



అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

ఎడిటర్: బిర్రు కరుణాకర్ Cell:9701249103



సంపుటి - 2 సంచిక -17 శుక్రవారం14 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# జగదీశ్‌రెడ్డి పై వేటు





- ఇది అందరి సభ.. మీ సొంతం కాదంటూ స్పీకర్‌నుద్దేశించి జగదీశ్ వ్యాఖ్యలు
- అధికార, విపక్షాల మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం
- స్పీకర్‌కు క్షమాపణ చెప్పాల్సిందేనని పట్టుబట్టినమంత్రి శ్రీధర్‌బాబు
- జగదీశ్ మాటల్లో తప్పేముంది? మీఒక్కరిదీ అనే పదం అన్ పార్లమెంటరీ కాదు ప్రశ్నించిన బిఆర్‌ఎస్‌నేత హరీశ్‌రావు
- సభ శాంతించకపోవడంతో వాయిదా వేసినస్పీకర్ దాదాపు ఐదు గంటల విరామం తరువాత తిరిగిప్రారంభమైన సభ
- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్
- ఎథిక్స్ కమిటీకి పంపాలని ఉత్తమ్ సూచన ఎథిక్స్ కమిటీ నిర్ణయం వచ్చే వరకు జగదీశ్‌ను సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి ప్రతిపాదన ఆ మేరకు తీర్మానం ప్రవేశపెట్టిన శ్రీధర్‌బాబు

2లో.

హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త): తెలంగాణ అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రె డ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు శాసనసభ స్పీకర్ గ డ్డం ప్రసాద్ కుమార్ప్రకటించారు. అసెంబ్లీ బ డ్జెట్ సమావేశాలు ముగిసే వరకు ఈ సస్పెన్ష న్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. స్పీకర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్‌రెడ్డి స భ్యత్వం రద్దు చేయాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రతిపాదించారు. శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్య ల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలన్నారు. బడ్జెట్ సెషన్స్ ముగిసే వరకు జగదీశ్‌రెడ్డిపై స స్పెన్షన్ వేటు వేయాలని సభావ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించగా స్పీకర్ గ డ్డం ప్రసాద్ కుమార్ అందుకు ఆమోదం తెలిపారు.

# తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ,మార్చి13(జర్నలిస్ట్ వార్త): రాబోయే 25 సంవత్సరాల్లో తెలంగాణను సమున్నతంగా నిలిపేందుకు తమ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతుగా నిలవాలని విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



# కేంద్రం కుట్రలను తిప్పికొడతాం



- నియోజకవర్గాల పునర్విభజన కాదు..
- దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతను కుదించే ప్రయత్నం
- ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజం
- డీలిమిటేషన్‌పై చెన్నైలో జరగనున్న జెఏసి భేటీకి రావాలని రేవంత్‌కు తమిళనాడు సీఎం స్టాలిన్ ఆహ్వానం
- రేవంత్‌ను కలిసి ఆహ్వానాన్నిఅందించిన డిఎంకె ప్రతినిధుల బృందం అధిష్ఠానం అనుమతితో వెళ్తా : రేవంత్

2లో.

# భగ్గుమన్న బిఆర్ఎస్

- 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ నేతల నిరసన
- నేడు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు పిలుపు ఉద్దేశపూర్వకంగానే జగదీశ్‌పై సస్పెన్షన్ వేటు ఆయన ఒక్క పొల్లు మాట మాట్లాడలేదు : కెటిఆర్ చరిత్రలో ఇది చీకటి రోజు :హరీశ్
- సస్పెన్షన్ సర్కార్ కుట్ర : జగదీశ్ బిఆర్ఎస్ నేతలను తెలంగాణ భవన్‌కు తరలించిన పోలీసులు

2లో.



# ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు

- ఒంటిపూట బడులపై విద్యాశాఖ కీలక ప్రకటన
- ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు బడులు
- ప్రభుత్వ, ప్రైవేట్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఆదేశాలు
- మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ప్రకటన



# ఎమ్మెల్సీలు ఏకగ్రీవం

- ఎమ్మెల్సీలుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం
- ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటన
- కాంగ్రెస్ నుండి ముగ్గురు, బీఆర్ఎస్, సీపీఐ నుండి ఒక్కొక్కరు చొప్పున ఏకగ్రీవం
- నేటితో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు



హైదరాబాద్మార్చి13(జర్నలిస్ట్ వార్త): తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు, బీఆర్ఎస్ నుండి ఒకరు, సీపీఐ నుండి ఒకరు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు.దీంతో, కాంగ్రెస్ అభ్యర్థులు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి దాసోజు శ్రవణ్, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీలుగా ఎన్నికైనట్లు ప్రకటించారు. వీరితో పాటు ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినప్పటికీ, నిబంధనల మేరకు లేవంటూ రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటి సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. గడువు ముగిసేవరకు ఐదు నామినేషన్లు మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు.

# ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ విడుదల

- కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం
- వారు బయటకుపోతే తప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



2లో.

# జగదీశ్‌రెడ్డి పై వేటు

(మొదటి పేజీ తరువాయి)
రెండో రోజు అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద కార్యక్రమం మొదలైంది. ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి మాట్లాడుతూ సభ మీ ఒక్కరిదే కాద ని స్పీకర్ నుద్దేశించి వ్యాఖ్యానించారు.
దీనిపై మండిపడిన కాం గ్రెస్ సభ్యులు స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని పట్టుబట్టారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగ గా సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. దీం తో స్పీకర్ సభను వాయిదా వేశారు. మధ్యా హ్నం సభ తిరిగి ప్రారంభమయ్యాక జగదీష్ రెడ్డిని సమావేశాల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్‌పై బిఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. తాము మాట్లాడేందుకు అవకాశమివ్వాలని బిఆర్ఎస్ సభ్యులు పట్టు పట్టారు. దీ నిపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన వ్యక్తం చేస్తూ సభ నుంచి బయటికి వెళ్లిపోయారు. సచివాలయం రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. అయితే జగదీష్ రెడ్డి స్పీకర్ ను అగౌరవపరిచేలా మాట్లాడిన అంశాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని కాంగ్రెస్ సభ్యులు కోరినట్టు సమాచారం.

సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం : తెలంగాణ అసెంబ్లీలో అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గురువారం సభలో చర్చ వాడీవేడిగా కొనసాగింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళానికి కారణమయ్యాయి.

ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ 36 నిమిషాల గవర్నర్ ప్రసంగంలో 360 అబద్ధాలు చెప్పించారని అన్నారు. ప్రసంగం చదివేటప్పుడు గవర్నర్ మనసు ఎంత నొచ్చుకుందోనని, రైతుల గురించి సభలో మాట్లాడుతుంటే ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటి వరకు అమలు కాలేదని అధికార పార్టీని ప్రశ్నించారు. అంతకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో విఫలమైందని నాలుగు బర్రెల కథను వినిపించారు. దీనిపై స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత బిఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీలపై మండిపడ్డారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పిన కెసిఆర్ తల నరుక్కున్నారా అని ప్రశ్నించారు. లక్ష అబద్ధాలు ఆడి అధికారంలోకి వచ్చారని, ప్రజలకు తప్పుడు వాగ్దానాలు చేశారని ధ్వజమెత్తారు. తరువాత సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ సభ సంప్రదాయాల ప్రకారం జరగాలని, అధికార పక్షమే సభా మర్యాదలు పాటించకపోతే ఎలాగని ప్రశ్నించారు.

మందబలం ఉందని ఇలా వ్యవహరించడం సరికాదని అన్నారు. ఆయన మాట్లాడుతుండగానే అధికార పార్టీ నేతలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నినానాదాలు చేయడంతో జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. ముందు రన్నింగ్ కామెంట్రీ ఆపి మూసుకుని కూర్చోవాలని సీరియస్ అయ్యారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్ కలుగజేసుకుని గవర్నర్‌కు గౌరవం ఇవ్వాలని, ఇదేం పద్ధతి అని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంలో అన్ని వివరంగా ఉన్నాయని తెలిపారు. అనంతరం జగదీశ్ రెడ్డి మాట్లడుతూ గవర్నర్ ప్రసంగాన్ని తప్పుదోవ పట్టించింది తాము కాదని కాంగ్రెస్ పార్టీనే అని ఆరోపించారు. దీనిపై అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ వైఫల్యాలను తమ సభ్యులు చెప్పారని అందులో తప్పేమి ఉందన్నారు. గత పదేళ్లలో చేయలేనిది తాము ఏడాదిలోనే చేసి చూపించామని పేర్కొన్నారు. ఇంతలోనే స్పీకర్ ప్రసాద్ కుమార్ కలుగచేసుకుని గవర్నర్ ప్రసంగంలోని అంశాలే మాట్లాడాలని జగదీశ్ రెడ్డికి సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు అసహనానికి గురికావద్దని, సభా సంప్రదాయాలు పాటించాలని, విరుద్ధంగా వ్యవహరించకూడదని సూచించారు. అయితే స్పీకర్ వ్యాఖ్య పట్ల జగదీశ్ రెడ్డి తీవ్ర అభ్యతరం వ్యక్తం చేశారు.

సభా సంప్రాదాయాలకు ఏది విరుద్ధమో చెప్పాలని, సభ స్పీకర్ సొంతం కాదని జగదీశ్ రెడ్డి కామెంట్ చేశారు. తనను ప్రశ్నించడమే సభా సంప్రదాయాలకు విరుద్ధమని స్పీకర్ అనగా సభలో జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. వెంటనే జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ సభ్యులు డిమాండ్ చేశారు. స్పీకర్ అధికారాలు, సభ్యుల హక్కులు ఏంటో తేలాకే మాట్లాడతానని జగదీశ్ రెడ్డి బదులివ్వగా సభలో గందరగోళం నెలకొంది. మధ్యాహ్నం వరకు ఇదే అంశంపై చర్చ జరిగింది. ఆ సమయంలో అసెంబ్లీ వాయిదా పడింది. దీంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు స్పీకర్‌ను ఉద్దేశిస్తూ జగదీష్ రెడ్డి మాట్లాడిన వీడియోని వీక్షించారు. తిరిగి మధ్యాహ్నం

# కేంద్రం కుట్రలను తిప్పికొడతాం

హైదరాబాద్ **మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
దక్షిణాది రా ష్ట్రాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పగబట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ కుట్రలను ఎదుర్కోవాలని కాంగ్రె స్ పార్టీ ఇప్పటికే సూత్రప్రాయంగా నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అనుమతి తీసుకుని తాను చెన్నై సమావేశానికి హాజరవుతానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశా రు. డీలిమిటేషన్‌తో సౌత్ స్టేట్స్ కు తీవ్ర నష్టం జరుగనుందని ఆరోపించారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డితో గురువారం తమిళనా డు మంత్రి కేన్ నెహ్రూ, డీఎంకే ఎంపీలు కనిమొ ళి, ఏ. రాజా, ఎన్.ఆర్ ఇళంగో, కళానిధి వీరాస్వామి, అరుణ్‌నెహ్రూ, డీఎంకే నేతలు భేటీ అయ్యారు. డీలిమిటేషన్, త్రిభాషా అంశాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 22న చెన్నైలో డీఎంకే నిర్వహించ తలపెట్టిన జేఏసీ సమావేశానికి హాజరు కావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన రేవంత్ రెడ్డి జేఏసీ సమావేశానికి ఆహ్వానం అం దిందని, పార్టీ అనుమతితో ఈ మీటింగ్ కు హాజ రు కానున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం పన్నుతున్న కు ట్రను తిప్పికొట్టడం, 2029 ఎన్నికల వరకు జరగబోయే పరిణామాలను ఎదుర్కొనేందుకు అవసరమైన కార్యాచరణపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. నియోజక వర్గాల పునర్విభజనకు సంబంధించి ఏవిధంగా వ్యవహరించాలనే అంశంపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కీలకపాత్ర పోషిస్తున్నారని, ఆయనను ప్రోత్సహిస్తామని సీఎం తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనపై తెలంగాణ రాష్ట్రంలోనూ చర్చలు జరిపేందుకు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపా రు. ఈ మేరకు అన్ని పార్టీల నేతలను ఆహ్వానించాలని డిప్యూటీ సిఎం మల్లు భట్టి , మాజీ మంత్రి జానారెడ్డికి సూచించినట్లు వెల్లడించారు. చెన్నై మీటింగ్ కంటే ముందే తెలంగాణ ప్రభుత్వ పరంగా కూడా రాష్ట్రంలోని అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకుంటామన్నారు. బీజేపీ పార్టీ నేతలను కూడా అఖిలపక్షానికి ఆహ్వానిస్తామన్నారు. ఇది ఒక రాజకీయ పార్టీకి చెందిన సమస్య కాదని మొత్తం దక్షిణ భారతదేశానికి నష్టం జరగబోయే అంశమఅన్నారు. తెలంగాణ నుంచి కేంద్ర కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అందువల్ల తెలంగాణతో సహా దక్షిణ భారతదేశానికి నష్టం కలిగించే డీలిమిటేషన్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్టాలిన్ తీసుకున్న నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు. ఈ విషయంలో స్టాలిన్ ను ప్రోత్సహిస్తామన్నారు. దక్షిణ భారత దేశం దేశ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి చేస్తున్నదని కేవలం బీజేపీని దక్షిణ భారతదేశంలోకి ప్రజలు రానివ్వడం లేదనే కక్ష్య సాధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.

## తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవండి...

హైదరాబాద్ **మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
ఢిల్లీలో కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి గురువారం కలిశారు. ఈసందర్భంగా 2025 సంవత్సరంలో హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ వివరాలను కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి చెందుతున్న రాష్టాల్లో తెలంగాణ ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరమైన హైదరాబాద్‌లో చేపట్టే కార్యక్రమాలకు తమ మంత్రిత్వ శాఖ మద్దతుగా నిలుస్తుందని కేంద్ర మంత్రి జైశంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేశారు. కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, నాగర్ కర్నూలు, భువనగిరి లోక్‌సభ సభ్యులు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్ **మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
ఒంటిపూట బడులపై తెలంగాణ పాఠశాల విద్యాశాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. రాష్ట్రంలో ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమవుతాయని ప్రకటించింది. ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పరిధిలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పనిచేస్తాయని ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను అన్ని మేనేజ్‌మెంట్లు అమలు చేసేలా పాఠశాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. కాగా, పదో తరగతి బోర్డు ఎగ్జామ్స్ కు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ తెలిపారు. అలాగే ఎస్ఎస్‌సీ పరీక్ష కేంద్రాలు ఉన్న స్కూల్స్ మాత్రం మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తాయని చెప్పారు. ఇక పిల్లలకు మధ్యాహ్న భోజనం 12.30 గంటలకు అందించి ఇంటికి పంపించనున్నారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు



మహబూబ్‌నగర్,: ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

## ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్సీ రాజాసింగ్ లేఖ విడుదల

### కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం

### వారు బయటకుపోతేతప్పిదే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు

### రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



హైదరాబాద్ **మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తుండగా కొంతమంది బీజేపీ పార్టీ నుంచి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు రహస్యంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో సమావేశం అవుతున్నారని, ఇది బీజేపీకి మంచిది కాదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో మొదటి నుంచి పేరుకుపోయిన చాలా మంది నేతలను పార్టీ నుంచి బయటకు పంపించి వేయాలని, వాళ్లని పార్టీ నుంచి బహిష్కరించాలన్నారు. దాంతో పాటుగా పార్టీని తమ అయ్య జాగీరుగా భావిస్తున్న వారు బీజేపీలో చాలా మంది ఉన్నారని, వారంతో కొన్ని సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులే అంటూ ఆరోపణలు చేస్తూ లేఖను రిలీజ్ చేశారు రాజాసింగ్. అలాగే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నవారి వివరాలు తనకు తెలుసని.. వారిపై త్వరలోనే బీజేపీ జాతీయ నాయకత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు లేఖలో పేర్కొన్నా రాజాసింగ్. దీనిపై రాజకీయ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది.

# భగ్గుమన్న బిఆర్ఎస్

హైదరాబాద్ **మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
రాష్ట్ర శాసనసభలో ప్రజాస్వామ్య విలువలకు పాతరేస్తూ నిరాధార ఆరోపణలతో బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేయడం దారుణమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారా వు విమర్శించారు. అనని మాటల్ని అన్నట్టుగా చెప్పి అబద్దా ల ఆధారంగానే ఎంఎల్ఎ జగదీష్‌రెడ్డిని కాంగ్రెస్ ప్ర భు త్వం సస్పెండ్ చేసిందని ఆరోపించారు. బడ్జెట్ సమావేశా ల్లో బిఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపుతున్న మూటల విషయాలు చర్చకి వస్తాయనే భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ తరువాత బిఆర్ఎస్ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలతో కలిసి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్త చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ, జగదీష్‌రెడ్డి సస్పెన్షన్‌కు వ్యతిరేకంగా శుక్రవారం అన్ని నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలకు జరుపుతామని వెల్లడించారు. ఉభయ సభల్లో గవర్నర్ చేసిన ప్రసంగంలోని అసత్యాలు, అర్ధసత్యాలను ఎత్తిచూపుతున్న జగదీష్ రెడ్డిని కుట్రపూరితంగానే ప్రభుత్వం సస్పెండ్ చేసిందని పేర్కొన్నారు.
అటు మంత్రులు ఇటు కాంగ్రెస్ శాసనసభ్యులు రన్నింగ్ కామెంట్రీ చేస్తూ ప్రసంగానికి అంతరాయం కలిగించినా కూడా ఆయన ఏమాత్రం సంయమనం కోల్పోలేదని చెప్పారు. ఎండిపోతున్న పంటలు, అధోగతిపాలైన వ్యవసాయం,రైతుల కష్టాలు, జరగని రుణమాఫీ,పడని రైతుబంధు, అమలుగాని ఆరు గ్యారెంటీలు, 420 హామీల వాగ్దాన భంగం మీద ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే తట్టుకోలేని ప్రభుత్వం జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేసిందన్నారు. ఆయన ఎక్కడా అన్ పార్లమెంటరీ పదాలు వాడలేదని స్పష్టం చేశారు. ఒక తండ్రిగా ప్రతిపక్ష నాయకుల హక్కులు కాపాడాలని ఆక్రోశం వ్యక్తం చేశారే కాని ఎక్కడా స్పీకర్‌ను అగౌరవపరచలేదని వ్యాఖ్యానించారు. వాస్తవం ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తనకు అలవాటైన నియంతృత్వ పోకడలతో ఐదు గంటలు సభను వాయిదా వేసి ఢిల్లీలో ఉన్న రేవంత్ రెడ్డి ఆదేశం మేరకు ఈ చర్య తీసుకున్నారని కెటిఆర్ మండిపడ్డారు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయమన్న కెసిఆర్ ఆదేశాలతో స్పీకర్, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిని కలిసి మూడ్ ఆఫ్ ది హౌజ్ తెలుసుకోవాలని తాము చేసిన సూచనను ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని పేర్కొన్నారు. జగదీష్ రెడ్డిని కనీసం వివరణ కూడా అడగకుండా, ఏం తప్పు చేశారో చెప్పకుండానే సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం దురంహకారానికి నిదర్శమని ఆగ్రహం వ్యక్తం చేశారు.
నేడు ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కెటిఆర్ పిలుపు
కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రపంచంలోనే అతిపెద్దదైన 125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ విగ్రహాన్ని సంకెళ్లతో బంధించిన నీచమైన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కెటిఆర్ విమర్శించారు. బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ ఉంటే కాంట్రాక్టులు, కమిషన్లు, ఢిల్లీకి పంపే మూటల విషయాలు చర్చకి వస్తాయన్న భయంతోనే తమ గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీకి మూటలు పంపడం మీద తప్ప పేదలకు మంచి చేసే విషయంలో ఈ ప్రభుత్వానికి ఎంత మాత్రం శ్రద్ధ లేదన్న సంగతి ప్రజలకు కూడా అర్థమైందన్నారు. భవిష్యత్తులో తప్పకుండా కాంగ్రెస్‌కు ప్రజాకోర్టులో శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఒక గొంతు నొక్కినంత మాత్రాన ఏదో సాధించామని భ్రమ పడతున్న కాంగ్రెస్ అప్రజాస్వామిక వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకార నియంత్రత పోకడలకు వ్యతిరేకంగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనానికి కెటిఆర్ పిలుపునిచ్చారు.

**శాసనసభలో ఆపినంత మాత్రాన ప్రజాక్షేత్రంలో ఆపలేరు : జగదీష్‌రెడ్డి**
శాసనసభలో ఏం జరుగుతుందో రాష్ట్ర ప్రజలంతా చూశారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ జగదీష్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాల ప్రసంగాలను ప్రసారం చేయట్లేదని ప్రజలు చెబుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం నిజాలు దాయాలనుకోవడం సాధ్యం కాదని చెప్పారు. శాసనసభలో తాను అప్రజాస్వామిక వ్యాఖ్యలు చేయలేదని, శాసనసభ హుందాతనం తగ్గించేలా మాట్లాడలేదని వ్యాఖ్యానించారు. స్పీకర్ అధికారులు, విధులేంటో తనకు తెలుసు అని స్పష్టం చేశారు. స్పీకర్ గౌరవానికి భంగం కలిగించేలా మాట్లాడలేదని తెలిపారు. తాను స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడలేదని, ప్రభుత్వాన్ని నిలదీసేలా మాట్లాడానని వివరించారు. తన సస్పెన్షన్ అనేది భయపెట్టే అంశం కాదని, ఇవేమీ తమని ఆపలేవని చెప్పారు. మరింత బలంగా గొంతు వినిపిస్తామని, శాసనసభలో ఆపినంత మాత్రాన ప్రజాక్షేత్రంలో ఆపలేరని వెల్లడించారు.
**కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు కోసింది -: మాజీ మంత్రి హరీష్ రావు**
కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం గొంతు కోసిందని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు, అక్రమ అరెస్టులు అని, అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్‌తో గొంతు నొక్కడం అని పేర్కొన్నారు. జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ స్పీకర్‌గా ప్రసాద్‌ను ప్రతిపాదించినప్పుడు బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం నెలకొల్పిందని, రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పార్టీ పేరు పెట్టింది కెసిఆర్ అని తెలిపారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
శుక్రవారం14 మార్చి 2025

## తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసిన ఎమ్మెల్యే నాయిని

### - నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం కోరిన ఎమ్మెల్యే



**హైదరాబాద్/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ ని గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతన పోలీస్ స్టేషన్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, కొత్త కాలనీల ఏర్పడుతున్నాయి. ప్రజల భద్రత దృష్ట్యా శాయంపేట, వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ ప్రజా రవాణా వ్యవస్థను పటిష్టం చేసేందుకు కేయూసి(కాకతీయ యూనివర్సిటీ సర్కిల్) పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేగా ప్రజా అవసరాల దృష్ట్యా శాయంపేట, వడ్డేపల్లి పరిధిలో పోలీస్ స్టేషన్, కేయూసీ పరిధిలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లేఖలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే అందించిన లేఖను స్వీకరించి ఆయన కోరిన ప్రకారం కృషి చేస్తామని డిజిపి సానుకూలంగా స్పందించారు.

## సిద్ధార్థలో ముందస్తు హెూలీ పండుగ వేడుకలు




**చెన్నారావుపేట/మార్చి13 (జర్నలిస్ట్ వార్త):**మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్లో గురువారం ముందస్తు హెూలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరిపై మరొకరు రంగులను చల్లుకుని పండగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రంగుల హెూలీ పండుగ ఉత్సవాలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. వేడుకల్లో భాగంగా కళ్ళల్లో రంగులు పడకుండా జాగ్రత్తగా వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జున్నుతుల కవిత, కుండె రోజా, బొజ్జ స్వప్న , ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన



**హనుమకొండ/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను బాసర ట్రిపుల్ఐటీ ఇన్చార్జి వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్, హైదరాబాద్ జేఎన్టీయూ విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూర్ హుస్సేన్, జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహశీల్దార్ జగత్ సింగ్, స్థానిక అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. బాసర ట్రిపుల్ఐటీ ఎక్స్ టెన్షన్ క్యాంపస్ ఏర్పాటుకు స్థల పరిశీలనలో భాగంగా వచ్చిన ఇంచార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, విశ్రాంత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ ప్రావీణ్యను కలిసి ఎక్స్ టెన్షన్ క్యాంపస్ స్థాపనకు కావలసిన భూమిని గురించి వివరాలను తెలియజేశారు. బాసర ట్రిపుల్ ఐటి క్యాంపస్ ఎక్స్ టెన్షన్ ఏర్పాటుకు అనువుగా తొలుత 50 ఎకరాల భూమి కావాలని ప్రతిపాదించగా, భవిష్యత్తు అవసరాల కోసం మరో 50 ఎకరాలు (మొత్తం 100 ఎకరాల భూమి) కేటాయించాలని బాసర ట్రిపుల్ ఐటీ ఇన్చార్జ్ వైస్ ఛాన్సులర్ ప్రొఫెసర్ గోవర్ధన్, ప్రొఫెసర్ మంజూరు హుస్సేన్ లు ప్రాథమిక ప్రతిపాదనలను చేశారు. క్యాంపస్ ఏర్పాటు కోసం కావాల్సిన వంద ఎకరాల భూమి గురించిన వివరాలను కలెక్టర్ తో సమావేశమై వివరించారు.

## 3వ, రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

### - ఎమ్మార్పీఎస్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ




**వర్ధన్నపేట/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల నిరాహార దీక్షలు గురువారం 3వ, రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. ఎస్సీల వర్గీకరణ చేసిన తర్వాతనే ఇప్పుడు ప్రకటించిన ఉద్యోగాలు ఎస్సీల వర్గీకరణ అమలైన తర్వాతనే ఈ ఉద్యోగ ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉప కులాలను కలుపుకుని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గజవెల్లి ప్రభాకర్, ముత్యాల మల్లేష్ మాదిగ ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు, చాద కర్ణాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షులు,వల్లందాస్ లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, ముత్యాల సులేందర్ మాదిగ కట్రాల గ్రామ అధ్యక్షులు, ఎడ్ల విష్ణు మాదిగ ఎమ్మార్పీఎస్ దమ్మన్నపేట గ్రామ అధ్యక్షులు, ఎర్ర రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, కుంటాల సారయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు, పసునూరి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ

### - వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**వరంగల్/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేసినట్లు గురువారం వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారం తీసుకోవాలన్నారు. ఎక్కువగా ఫ్రూట్స్, క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకుంటే ప్రతి కాంపిటీషన్ లో సులభంగా విజయం సాధించవచ్చునని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి.సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36,368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు(92.36) శాతం నిర్వహించినట్లు తెలిపారు. అందులో 1,024 మంది కంటి దృష్టిలోపంతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులను గుర్తించడం జరిగిందన్నారు. వారికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ వద్దకు తిరిగి నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ, ఆన్లైన్ లో స్టేట్ కి పంపించినట్లు తెలిపారు. స్టేట్ నుండి 3,33 మంది విద్యార్థినీ విద్యార్థులకు కంటి అద్దాలు పంపించారని తెలిపారు. అట్టి అద్దాలను నవోదయ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కలెక్టర్ చేత పంపిణీ చేశామని చెప్పారు. ఈ కార్యక్రమం నేటి నుండి జిల్లాలో జిల్లా ఇన్టెజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఆర్.బిఎస్.కె వైద్యాధికారులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.బి.ఎస్.కే వైద్యాధికారి డాక్టర్ నాగేశ్వరరావు, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఆప్తాలమిక్ అధికారులు ప్రతాపగిరి ప్రసాద్, రాజేందర్, నవోదయ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19 లోపు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలి

### - రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి






**వరంగల్/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** ఈనెల 19లోపు ఓటర్ జాబితా సవరణ, ఇతర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వార సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ జిల్లాలో ప్రతి 3 నెలలకు ఒకసారి పకడ్బందీగా అప్ డేట్ కావాలన్నారు. నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక పౌరుడికి ఓటు హక్కు కల్పించాలని తెలిపారు. ఓటర్ జాబితా సవరణ, పోటీ చేసిన అభ్యర్థుల వివరాల సమర్పణ, బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మార్చి19లోపు సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలని ఆదేశించారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించే సమయంలో మీటింగ్ మినిట్స్ పకడ్బందీగా నమోదు చేసుకోవాలన్నారు. సమావేశానికి హాజరైన ప్రతినిధుల సంతకాలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో తీసుకోవాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం మినిట్స్ ఇతర వివరాలను మార్చి 27లోపు ఎన్నికల కమిషన్ కు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా రెవెన్యూ డివిజన్ అధికారులు, ఏం.ఆర్.ఓ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశాలు నిర్వహించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో నూతన ఓటర్ నమోదు, ఓటు బదిలీ, మరణించిన వారి ఓటర్ వివరాల తొలగింపు వివిధ అంశాలకు వాడే ఫారం 6,7,8 వివరాలను పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**హనుమకొండ/మర్చి13(జర్నలిస్ట్ వార్త):** ఇంటర్మీడియట్, 10వ తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. గురువారం హనుమకొండ హంటర్ రోడ్డులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల (ధర్మసాగర్)ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ఎలా రాస్తున్నారు, నీట్, ఎంసెట్ లకు దరఖాస్తు చేశారా అని కలెక్టర్ జూనియర్ కళాశాల విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి క్లాస్ రూములకు వెళ్లి విద్యార్థునులతో కలెక్టర్ మాట్లాడారు. వార్షిక పరీక్షల సన్నద్ధత గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అందులో ఉన్న వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసెట్, నీట్ పరీక్షల పుస్తకాలను కళాశాల విద్యార్థినులకు కలెక్టర్ అందజేశారు. వంట గది, స్టోర్ రూమ్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని, కూరలను పరిశీలించారు. విద్యార్థినులకు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వేళల్లో అల్పాహారం, భోజనం, అందించే మెనూ చార్ట్ ను పరిశీలించారు. విద్యార్థినులకు సంబంధించిన టాయిలెట్స్ ను పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న ఇంటర్మీడియట్ విద్యార్థినులతో పాటు వార్షిక పరీక్షలు రాయబోతున్న విద్యార్థినులతో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు బాగా సన్నద్ధమై ఫలితాల్లో మంచి మార్కులు సాధించాలి, రాష్ట్రంలో జిల్లా పేరును నిలపాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు కలెక్టర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. ప్రిన్సిపల్ శైలజ, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో మాట్లాడి సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యథాస్థానానికి పాఠశాల, కళాశాలను తరలించేందుకు అక్కడ కావాల్సిన వసతి సదుపాయల గురించి ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిని మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినులకు కలెక్టర్ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతర పరీక్ష సామాగ్రి అందజేశారు. పదో తరగతి హాల్ టికెట్లను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. కలెక్టర్ వెంట పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థినులు ఉన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

### - తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య



**వర్ధన్నపేట/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య అన్నారు. గురువారం తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ అధ్యక్షులు మామిండ్ల చెన్నయ్య యాదవ్ మాట్లాడుతూ మార్చి15వ, తేదీ నుండి ఏప్రిల్ 14వ, తేదీ వరకు మహనీయుల జయంతి సందర్భంగా ఈ మాసాన్ని మహనీయుల పవిత్ర మాసంగా చేపట్టి ప్రభుత్వం, ప్రజలు, వివిధ పార్టీల నాయకులు మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. మార్చి15వ తేదీన బహుజన రాజ్యాధికార పితామహులు మాన్యశ్రీ కాన్షిరాం జయంతితో ప్రారంభమై ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతితో ఈ మాసం ముగుస్తుందని అన్నారు. అందువల్ల మార్చి15వ, తేదీన కాన్షిరామ్ జయంతి ఏప్రిల్ 5వ, తేదీన బాపు జగ్జీవన్ రావు జయంతి, ఏప్రిల్ 11వ, తేదీన మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి, ఏప్రిల్ 14వ, తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించి, ప్రజలను భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలను వరంగల్ జిల్లా వ్యాప్తంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వారి వెంట తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, భాస్కర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో నైపుణ్యాల వెలికితీసే వేదిక నెహ్రూ యువకేంద్రం

**- జిల్లా విద్యాధికారి రాజేందర్**







భూపాలపల్లి/మార్చి13(జర్నలిస్ట్ వార్త): విద్యార్థులతో పాటుగా యువతలో ఉన్న వివిధ రకాలనైపుణ్యాలు వెలికితీసే వేదికగా నెహ్రూ యువకేంద్రం మని జిల్లా విద్యాధికారి రాజేందర్ అన్నారు. గురువారం మై భారత్ ఆధ్వర్యంలో సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో నెహ్రూ యువకేంద్ర మై భారత్ కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్ మాట్లాడుతూ, పంచప్రాణ్ అనే అంశాలతో ఏడు విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. భారత ప్రభుత్వం 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలిచే లక్ష్యంతో చేస్తున్న కృషిలో భాగంగా యువ ఉత్సవ్‌లో విద్యార్థులను భాగం చేస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం చేపడుతున్న కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనడం సంతోషకరం అని అన్నారు. యువ ఉత్సవ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా జిల్లా విద్యాధికారి రాజేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యా సంబంధమైన అంశాలతో పాటుగా ఇతర అంశాల్లోనూ నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. ఆయా నైపుణ్యాలను వెలికితీసే విధంగా నెహ్రూ యువకేంద్ర మై భారత్ యువ ఉత్సవ్ నిలిచిందని కొనియాడారు. ఏడు పోటీలలో పాల్గొన్న విజేతలకు అభినందనలు తెలిపారు. జిల్లా యువజన సంక్షేమాధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ, గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఉత్సాహంగా పాల్గొనడం సంతోషకరమని ప్రశంసించారు. యువతీ యువకులు ఇలాంటి అవకాశాలు ఉపయోగించుకోవాలని సూచించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్ సూరునేని మాట్లాడుతూ, యువత చదువుతో పాటుగా పోటీ పరీక్షలు, వ్యక్తిత్వ వికాసం అంశాలపై సైతం దృష్టి పెట్టాలని కోరారు. విజేతలుగా నిలిచే విధంగా వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవాలని ఆయన సూచించారు. జిల్లా సైన్స్ అధికారి స్వామి మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హరికృష్ణ, అధ్యాపక బృందం, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-కల్లూరు ఎస్సై హరిత**



కల్లూరు/మార్చి13(జర్నలిస్ట్ వార్త): హెూలీ పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కల్లూరు ఎస్సై డి.హరిత అన్నారు. గురువారం హెూలీ పండుగ సందర్భంగా ఎస్సై హరిత మాట్లాడుతూ రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, వాహనాలపై గుంపులు గుంపులుగా తిరుగినా పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, వాహనలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మార్చి14 న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంక్షాలు అమలులో ఉంటాయని తెలిపారు.ఈ సందర్భంగా కల్లూరు మండల ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు కల్లూరు ఎస్సై హరిత.

# అంబులెన్స్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** మారుమూల ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు సత్వరం అందించేందుకు అంబులెన్స్ అందించిన ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు. గురువారం జిల్లా కలెక్టర్ ప్రాంగణంలో ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ అందించిన అంబులెన్స్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కామేపల్లి, కారేపల్లి మండలంలోని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలను సత్వరం అందించేందుకు ఉపయోగపడే విధంగా ఆర్.ఐ.ఎన్.ఎల్. సంస్థ కార్పోరేట్ సోషల్ రెస్పాన్స్ బులిటీ క్రింద అంబులెన్స్ అందించడం చాలా సంతోషకరమని అన్నారు. ఆర్.ఐ.ఎన్.ఎల్. మాధారం డోలమైట్ మైన్ డీజీఎం, ఇంచార్జ్ మైన్స్ బి.యు.వి.ఎన్. రాజు మాట్లాడుతూ, ఆర్ఐఎన్ఎల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్), కార్పొరేట్ ఎన్విబిలిటీ ద్వారా సమాజంలోని పేదలకు, వెనుకబడిన వారికి సహాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కళావతి బాయి,ఆర్.ఐ. ఎన్.ఎల్. హెచ్.ఆర్.సీనియర్ మేనేజర్ పి.చిట్టి రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**







**భూపాలపల్లి/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం కాళేశ్వరం ఈ ఓ కార్యాలయంలో ఎస్పి కిరణ్ ఖరేతో కలిసి పుష్కరాలు సందర్భంగా చేపడుతున్న పనులపై పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్, వైద్య, దేవస్థానం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 25 వరకు పుష్కరాల అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పుష్కరాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం తగదని, వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఘాట్లు, రోడ్లు, శానిటేషన్, తాగునీటి సదుపాయాల పనులను గడువులోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పనుల పురోగతిపై ప్రతి వారం సమీక్షించి, తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాల నిర్వహణలో సంబంధిత శాఖల సమన్వయం ఎంతో ముఖ్యమని, అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వివఐపీ ఘాటును సందర్శించి వివిఐపీ ఘాట్ నుంచి స్నాన ఘట్టాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం, సరస్వతి తల్లి విగ్రహ ఏర్పాటు స్థలాన్ని పరిశీలించారు.ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలు గుర్తించి నివేదిక అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈఈ తిరుపతి, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, విద్యుత్ శాఖ డీఈ రామిరెడ్డి, దేవస్థానం ఈవో మహేష్, ఆర్కి టెక్చర్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలి

**గణపురం ఎస్ఐ రేఖ అశోక్**



**భూపాలపల్లి/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హెూలీ వేడుకలు జరుపుకోవాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ విజ్ఞప్తి చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయ అబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హెూలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దన్నారు. రంగుల హెూలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదనితెలిపారు. హెూలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయన్నారు.మధ్య సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని సూచించారు. హెూలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగాఎస్ఐ హెచ్చరించారు. ప్రజలందరూ హెూలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

# సీపీ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య



**హనుమకొండ/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య వరంగల్ సీపీకి మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును ప్రకటించాలి



**లింగాలఘణపురం/ మార్చి13(జర్నలిస్ట్ వార్త):** జనగామ జిల్లా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు ప్రకటించాలని, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం, అధ్యక్షులు వంగ సదానందం, ప్రభుత్వానికి , డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గౌరవ సంఘం సొసైటీ అధ్యక్షులు, బోయిని శివాల్ స్వామి ఆధ్వర్యంలో ఈనెల మార్చి 21 తేదీ జనగామ జిల్లా లో ఒక్కరోజు జరిగే దీక్ష కార్యక్రమం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంగ సదానందం పాల్గొని మాట్లాడుతూ, కల్లుగీత వృత్తిదారుల, సమస్యలపై నిర్వహించే దీక్షపై, గీతా కార్మికులు, దీక్షకు తరలిరావాలని, ఆయన పిలుపునిచ్చారు. గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండాల మల్లేష్, విద్యార్థి సంఘం, రాష్ట్ర అధ్యక్షులు మల్కాపూరి శ్రీకాంత్ గౌడ్, సొసైటీ ఉపాధ్యక్షులు, బెజ్జం ఆంజనేయులు, కార్యదర్శి, ఎడ్ల తిరుపతి, ఆకుల నరసయ్య, పుల్కరం యాకయ్య, సోషల్ మీడియా ఇన్ఛార్జ్, వసంత్ కుమార్, సోమపతి లక్ష్మయ్య, తదితరు పాల్గొన్నారు.

# దేశప్రగతిలో విద్యార్థులే కీలక పాత్రధారులు



సత్తుపల్లి/మార్చి13(జర్నలిస్ట్ వార్త):దేశప్రగతిలో విద్యార్థులే కీలక పాత్రధారులని సత్తుపల్లి మండల విద్యాశాఖాధికారి నక్కారాజేశ్వరరావు అన్నారు. గురువారం నవచైతన్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జెడ్ పి ఎస్ ఎస్ కాకర్లపల్లి స్కూల్లో 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందించారు.ఈ సందర్భంగా సత్తుపల్లి మండల విద్యాశాఖాధికారి నక్కారాజేశ్వరరావు మాట్లాడుతూ కల్లూరు మండలం పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన నున్న. నరేష్ – లావణ్య దంపతుల కుమారుడు తక్షిత్ రామ్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణి చేశారు. 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయాలని ఆకాంక్షించారు. సత్తుపల్లి మండలంలో వివిధ పాఠశాలల 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రూ.10,000 రూపాయలు సాయాన్ని అందించిన నరేష్ –లావణ్య దంపతులకు,వారి కుమారుడు తక్షిత్ రామ్ కు నవచైతన్య చారిటబుల్ ట్రస్ట్ అద్యక్ష, కార్యదర్శులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి బహిరంగ విజయవంతం చేయాలి

**-నియోజకవర్గానికి 800 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం -స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**





ధర్మసాగర్/మార్చి13(జర్నలిస్ట్ వార్త): ఈనెల 16న జరుగు ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుశిత గార్డెన్స్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్త సాయి సమావేశం ధర్మసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి విచ్చేసి మాట్లాడుతూ ఈనెల16న నిర్వహించే బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు ధర్మసాగర్ మండలంలోని ఆయా గ్రామాల నుండి సీఎం సభ జనసమీకరణ పై గ్రామాల వారిగా వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ నాకున్న ఏకైక స్వార్థం నియోజకవర్గ అభివృద్దే నని, నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎల్లప్పుడూ తాపత్రయపడతానని అన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గ అభివృద్ధి కోసం 800 కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. నియోజకవర్గ కేంద్రానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తీసుకువచ్చి ఈ 800 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేపించడంతోపాటు, నియోజకవర్గంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల వివరాలను సీఎం గారి దృష్టికి తీసుకువెళ్లి మరిన్ని ఎక్కువ నిధులు మంజూరు తీసుకోవడం కోసమే లక్ష్యంగా భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అందరి సహకారం ఉండాలని కోరారు. మన నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలన్నా, ముఖ్యమంత్రి గారికి మన నియోజకవర్గం పై ఉన్న అభిమానాన్ని కాపాడుకోవాలన్న ఈ నెల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించే ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.



**లింగాలఘణపురం/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని నెల్లుట్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, గురువారం, సిహెచ్ సమ్మక్క ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, వారి యొక్క ప్రతిభాను వెల్లడించుకున్నారు. ఎంఈఓ గా పి సుశాంత్, హెచ్ఎం గా హైతిలి, పిఈటిగా, సిరి చందన, ఉపాధ్యాయులుగా, విష్ణు ప్రియ, హర్షిని, చందన, గల విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, ప్రతిభను వ్యవహరించారు. అనంతరారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలో ప్రోత్సహించేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించాలని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి ఎస్ హెచ్ హెడ్మాస్టర్, శ్రీలత, యం మంజుల, కే సునీత దేవి, పి రాజు శంకర్, టి ఉషారాణి, టీ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల నింపి పంట పొలాలకు నీరు అందజేయండి.

**లింగాలఘణపురం/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** కాయ కష్టం చేసి, నోటి కాడికి వచ్చే బుక్క ఎండిపోవడం బాధాకరమని, మండలంలోని బండ్లగూడెం గ్రామానికి చెందిన, రైతు చల్లా వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాకు ఉన్న అటువంటి 2ఎకరాల భూమిని లో, వరి నాటు వేశాను. ఇప్పటివరకు వరి పంట పొలానికి, బోరు ద్వారా నీరు అందేది. గత కొద్ది రోజుల నుండి, కరెంటు ఎద్దడితో, చెరువులలోని ఉన్న,భూగర్భ జలాలు ఎండిపోయి, వరి పంట పొట్ట వచ్చేసరికి, ఎండిపోవడం దురదృష్టకరమని వారు చాలా బాధపడ్డారు. గత బీ ఆర్ఎస్ ప్రభుత్వంలో, 24 గంటల కరెంటు ఇచ్చి, వరి పంట పొలాలకు సాగునీరు అందేలా ప్రభుత్వం అందజేసిందని వారు తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే, రైతులకు అన్ని కష్టాలే వచ్చాయని, రాత్రి వేళలో కరెంటు ఇచ్చి, కరెంటు ఎప్పుడు వస్తుందో పోతుందో తెలియకుండా, తెలియడం లేదని, రైతులకు సరిపడా కరెంటు సరఫరా చేసి ఆదుకోవాలని వారు అన్నారు. రిజర్వాయర్ల ద్వారా, మండలంలోని బండ్లగూడెంలోని, కొత్త చెరువుకు, కాలువ ద్వారా, నిర్నింపి, బోర్లు ఎండిపోకుండా, భూగర్భ జలాలు అందుతాయని వారికి తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని, రైతులకు పంట పొలాలకు సాగునీరందేలా ప్రభుత్వం చర్య తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.



# కేసుల నమోదులో జాప్యం చేయవద్దు







**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**

బోథ్/మార్చి13(జర్నలిస్ట్ వార్త): కేసుల నమోదులో జాప్యం చేయకుండా సక్రమంగా కేసుల నమోదు చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. గురువారం ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్,జార్వత్నూర్ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోథ్ పోలీస్ స్టేషన్ లో ఒక మొక్క నాటి పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలపై వాటి స్థితిగతులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, ప్రతి ఒక్క ఫిర్యాదును ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో వారీగా ఉన్న రౌడీ షీటర్ లను, సస్పెక్ట్ షీట్లను ఓపెన్ చేసి వారిని నిరంతరం తనిఖీ చేస్తూ ఉండాలని తెలియజేశారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు జాగ్రత్తలు చేపడుతూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రిసెప్షన్ సెంటర్ నందు వచ్చే వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా సిబ్బందిని కేటాయించి బాధితులకు తగు న్యాయం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ లో ఉండే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించేలా చూసుకోవాలని తెలిపారు. కేసుల నమోదు ఎటువంటి జాప్యం లేకుండా ఉండాలని తెలిపారు. ఘన్పూర్ చెక్ పోస్ట్ ని పరిశీలించి వాహనాల రాకపోకలు గమనించారు, అదేవిధంగా మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున దొంగలు వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తతో ఉండాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బందికి అన్ని రకాల విధులను కేటాయిస్తూ వారిని అని రంగాలలో నిష్ణాతులను చేసే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోథ్ సర్కిల్ సీఐ ఏ వెంకటేశ్వర్లు, బోథ్, బజార్హత్నూర్ ఎస్సై ఎల్ ప్రవీణ్, ఏ అప్పారావు, పిఎస్ఐ రాజశేఖర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి



**ధర్మసాగర్/మార్చి13 (జర్నలిస్ట్ వార్త):** అసెంబ్లీ సాక్షిగా ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తారని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి అమలు చేసిన తర్వాతనే ప్రభుత్వ ఉద్యోగ నియమకాలు ఫలితాలను విడుదల చేయాలని గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి అన్నారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికీ ఐదవ రోజు చేరుకున్నాయి ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ,ఆగ మేఘాల మీద ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు ఫలితాలను విడుదల చేయుటలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను 01-08-2024 రోజున వర్గీకరణ బిల్లును సుప్రీంకోర్టులో ప్రవేశపెట్టి ఆమోదం తెలపడం జరిగింది అదే రోజు అసెంబ్లీ సమావేశలు జరుగుతుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తున్నానని ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ డిమాండ్ న్యాయమైనదని వారి డిమాండ్ సుప్రీంకోర్టు తీర్పుకు కట్టుబడి ఉన్నామని కచ్చితంగా వర్గీకరణ చేస్తానని చెప్పడం జరిగిందని అన్నారు తీర్పు వెలువడి ఆరు నెలల సమయం గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వర్గీకరణ చేయకుండా మాలల ఒత్తిడికి తాలొగ్గి వర్గీకరణ విషయాన్ని పక్కన పెట్టి ఉద్యోగ ఫలితాలను విడుదల చేయట వాతర్యం ఏమిటి అని అన్నారు.తక్షణమే ఉద్యోగ ఫలితాలను నిలిపివేసి వర్గీకరణ ద్వారా మాత్రమే ఉద్యోగ ఫలితాలను విడుదల చేయాలని మాదిగలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాదిగ హృదయాలలో తన రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి, మండల ఉపాధ్యక్షులు,లక్క శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బొడ్డు విప్లవ్ కుమార్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, వికలాంగుల పోరాట మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నక్క రమేష్, కుర్సపల్లి ప్రణయ్ మాదిగ, కుర్సపల్లి విజయ్ మాదిగ, కుర్సపెల్లి ప్రశాంత్ మాదిగ,వస్కుల ప్రభాకర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహనా కలిగి ఉండాలి

**-ఏపిఎం బోథ్ మాధవ్**





బోథ్/మార్చి13(జర్నలిస్ట్ వార్త):సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలని బోథ్ ఏపిఎం బోథ్ మాధవ్ అన్నారు.బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం మానవ అభివృద్ధి విభాగంలో భాగంగా మానవ అక్రమ రవాణా. లైంగిక వ్యాపారం. సైబర్ ఆధారిత. అక్రమ రవాణా అంశాల పైన గ్రామ సంఘాల ఓబి లకు గ్రామ సంఘాల అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో భాగంగా బోథ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంల మండల టి ఓ టి టీమ్స్ ఏపీఎం మాధవ్ సీసీలు సంజీవ్ గంగాధర్ సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ గ్రామ సంఘాల ఓబి లకు ఈ గ్రామ సంఘాల వివోఏలకు మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆదారిత అక్రమ రవాణా అంశాల పైన శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపి ఎం మాధవ్ మాట్లాడుతూ. మానవక్రమ రవాణా అంటే ఏమిటి మానవక్రమ రవాణా ఎలా చేస్తారు. అక్రమ రవాణాలలో ఎవరిని టార్గెట్ చేస్తారు. ఏ విధంగా మాయ మాటలతో తప్పు దోవ పట్టిస్తారు. ఎటువంటి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్తారు మంచి ఉపాధి కల్పిస్తామని ఇలా నమ్మిస్తారు తిరిగి అక్రమ మానవ రవాణా చేయడంలో ఎవరెవరు కీలకపాత్ర వహిస్తారు. ఎవరు ఎవరు మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు. తదితర అంశాల పైన వివరించారు. సీసీ సంజీవ్ మాట్లాడుతూ ఈ మధ్యలో సైబర్ ఆధారిత నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని మహిళలు ముందు జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా మీకు డబ్బులు వచ్చినాయి మీ ఓటిపి నంబర్ చెప్పండి మీకు డబ్బులు వేస్తాము అని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ చేస్తే ఈ పరిస్థితిలో వాళ్లకు మన ఓటీపీ గాని మన సమాచారం ఏమీ కూడా ఇవ్వకూడదని అన్నారు. ప్రతి మహిళ మానవ అక్రమ రవాణా నిషేధిత గంజాయి క వ్యాపారం చేసేవాళ్లు శిక్షలు ఏ విధంగా ఉంటాయి వాటికి సంబంధించిన సెక్షన్లు శిక్షలు జరిమానాల గురించి వివరించారు. సీసీ గంగాధర్ మాట్లాడుతూ. పిల్లలకు మహిళలకు సైబర్ నేర ఆధారిత నేరాలు జరిగినప్పుడు వెంటనే మహిళలు ఈవోలు స్పందించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు మహిళలకు అన్యాయం జరిగితే 100 108 181 ఆడపిల్లలకు అన్యాయం జరుగుతే టోల్ ఫ్రీ నెంబర్ 1098 నూ సైబర్ నేరాలు జరుగుతే 1930 నంబర్లను సబ్ బ్రాండ్ నుంచి వెంటనే ఫోన్ చేయాలని ఫోన్ చేస్తే పోలీసులు వెంటనే వారిని రక్షించే అవకాశం ఉంటుందని అన్నారు. బోథ్ సామాజిక కార్యకర్త పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆస్తిపాస్తులు ధనము ఇవ్వకుండా పరవాలేదు కానీ చిన్న వయసు నుంచి ఆడపిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు మంచి జ్ఞానము తెలివితేటలు మంచి విద్యను చదివించి ఒక ఝాన్సీ లక్ష్మీబాయి రాణి రుద్రమ్మ జీజా భాయ్ తయారు చేయాలని అప్పుడే వారు నిద్ర యొక్క శక్తుల నుంచి వారికి వారే రక్షణ కల్పించుకుంటారని అన్నారు. టీవీలలో సినిమాలలో సీరియల్ చెడిపోకుండా ముందు జాగ్రత్తగా. ప్రతి తల్లిదండ్రుల పిల్లలకు కరాటే లాటిపింపడం తమకు తాము ఎలా రక్షించుకోవాలని మంచి నైపుణ్యం గల విద్యను అందించి వారికి నైతిక విలువలను తెలియజేసి కలియుగంలో జరుగుతున్న మానవ అక్రమ రవాణా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు అత్యాచారాలు లైంగిక వ్యభిచారాలు పైన తల్లిదండ్రులతో తమ పిల్లలకు ముందు జారుగా తెలియజేయాలని మానవ అక్రమ రవాణా ఎలా పాల్పడుతున్నారు ఎలా మోసం చేస్తున్నారు మోసపోకుండా ఉండాలంటే మనం ఎటువంటి జాగ్రత్త పాటించాలి. అలా ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే వారి నుంచి మనం ఎలా రక్షణ పొందాలి ఎవరిని సంప్రదించాలి తదితర అంశాల పైన తల్లిదండ్రులతో తమ పిల్లలకు అవగాహన కల్పించాలని అన్నారు.గంగాధర్ మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘం అధ్యక్షురాలు గ్రామ సంఘాల వివోఏలు మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత నేరాలు మద్యం విక్రయాలు గంజాయి స్మైలింగ్ జరగకుండా మీ మీ గ్రామంలో ఉన్న మహిళా సంఘ సభ్యులకు టీనేజ్ ఆడపిల్లలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఈ అక్రమ రవాణా నివారించడం కోసం సమిష్టిగా గ్రామస్తుల సహకారంతో గుర్తిస్తాయిలో నివారించాలని అన్నారు. ప్రతి వివోఏ గ్రామ సంఘం సమావేశంలో మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆదారిక నేరాలు పైన ఒక ఎజెండా అంశంగా పెట్టి ప్రతి గ్రామ సంఘన సమావేశంలో వైన్ సాగసంఘాలక వివరించాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమాఖ్య కార్యదర్శి శివంతా స భాయి సీసీలు గ్రామ సంఘాల ఓబీలు గ్రామ సంఘాల వివో ఏలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ టన్నెల్ పరిశీలించిన మంత్రి తుమ్మల



**సత్తుపల్లి/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి మండలం యాతలకుంట గ్రామ సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ టన్నెల్ పనులను గురువారం మంత్రి తుమ్మల పరిశీలించారు. అనంతరం అధికారులకు పలు ఆదేశాలు, సూచనలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ . స్వయంగా మంత్రి తుమ్మల ట్రాక్టర్ నడుపుతూ టన్నెల్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా కలెక్టర్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు దుర్గాప్రసాద్,ఉన్నత అధికారులు, బాలసాని లక్ష్మి నారాయణ, ఏ ఎం సి చైర్మన్ లు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చలగుళ్ళ నరసింహరావు,ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, యథలకుంట గ్రామ కాంగ్రెస్ నాయకులు తమ్మిన రవి, చింతల లక్ష్మి నారాయణ,మాజీ ఉపసర్పంచ్ వెచ్చ రామ్ ప్రసాద్, పల్లె రామకృష్ణ, గుండు వీరభద్రం, మాజీ సర్పంచి తాటి మోహనరావు,గ్రామ కార్యకర్తల పాల్గొన్నారు.

# వర్గీకరణ అమలైన తర్వాతనే ఉద్యోగ ప్రక్రియను అమలు చేయాలి

## -గోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు



వర్ధన్నపేట/మార్చి13(జర్నలిస్ట్ వార్త): వర్గీకరణ అమలైన తర్వాతనే ఉద్యోగ ప్రక్రియను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ అన్నారు. గురువారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి,అనుబంధ సంఘాల నిరాహార దీక్షలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన మూడవ రోజు కొనసాగడం జరిగింది ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవాలని ఎస్సీల వర్గీకరణ చేసిన తర్వాతనే ఇప్పుడు ప్రకటించినటువంటి ఉద్యోగ ఎస్సీల వర్గీకరణ అమలైన తర్వాతనే ఈ ఉద్యోగ ప్రక్రియను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నా లేని పక్షంలో పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఉప కులాలను అన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రభాకర్ చిందు చిందుఅక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు,చాడ కర్ణాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ వర్ధన్నపేట మండల ఉపాధ్యక్షులు వల్లందాస్ లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,ముత్యాల సులేందర్ మాదిగ కట్రాల గ్రామ అధ్యక్షులు,ఎడ్ల విష్ణు మాదిగ ఎమ్మార్పీఎస్ దమ్మన్నపేట గ్రామ అధ్యక్షులు,ఎర్ర రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుంటాల సారయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు,పసునూరి కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి



బోథ్/మార్చి13(జర్నలిస్ట్ వార్త):రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబూద్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బత్తుల రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల కోసం నిరుద్యోగులు వారి కాళ్ళ మీద వారు నిలబడాలన్న ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం ద్వారా మూడు లక్షల నుండి ఐదు లక్షల వరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడానికి మార్చ్ 15 నుండి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులు స్వీకరణ జరుగుతుందన్నారు. ఇ గొప్ప అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఇంత గొప్ప పథకం ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి ఇంచార్జ్ మంత్రివర్యులు సీతక్క కి బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ కి నిరుద్యోగుల తరుపున ధన్యవాదములు తెలిపారు.

# బాలికలకు ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అవసరం

## కరాటే శిక్షణఅధికారి భాస్కరాచారి





**సత్తుపల్లి/మార్చి13(జర్నలిస్టు వార్త):** బాలికలకు ఆత్మరక్షణకు కరాటే శిక్షణ అవసరమని కరాటే శిక్షణఅధికారి భాస్కరాచారి అన్నారు. గురువారం రేజర్ల హైస్కూల్లో కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే శిక్షణ ఇస్తున్న భాస్కరాచారి మాట్లాడుతూ ఆత్మస్థైర్యం సమకూరేందుకు ఝాన్సీ లక్ష్మీబాయి ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమానికి ప్రభుత్వ శ్రీకారం చుట్టిందన్నారు.

ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థినులకు కరాటే శిక్షణకు అర్హులు లని తెలిపారు. నియోజకవర్గంలోని 42 పాఠశాలల్లో 2216 మంది బాలికలకు ప్రస్తుతం శిక్షణ పొందుతున్నారన్నారు. మూడునెలల పాటు వారంలో రెండు రోజులు శిక్షకులు కరాటే విద్యను నేర్పిస్తున్నారని,మొత్తం రూ. 15000 గౌరవ వేతనంఅందిస్తుండన్నారు. శిక్షణార్థులు రోజువారి సాధన ద్వారా ఆశించిన ఫలితాలు వస్తాయన్నది ప్రభుత్వా లక్ష్యంమని వివరించారు.

ఏమేమి నేర్పిస్తున్నారు ?ఆత్మరక్షణలో భాగంగా పంచులు, డిఫెన్స్, అపెన్స్, కటాస్, ఫైటింగ్ వంటి అంశాల్లో శిక్షణ పొందుతున్నారన్నారు. నైపుణ్యం ఉపయోగాలు, బాలికలకు మంచి వ్యాయామంగా మారి ఈ విద్యతో శరీరంలోని అన్ని అవయవాల్లో కదలిక వస్తుందని తెలిపారు.రక్త ప్రసరణ మంచిగా జరిగి అనారోగ్య సమస్యలు తగ్గుముఖం పడతాయని వివరించారు.చదువులు ఆటల్లో చురుగ్గా వ్యవహరిస్తారన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే భౌతిక మానసిక దాడులను ఎదుర్కొనేందుకు దోహదపడుతుంది సామాజిక సమస్యలను ఎదుర్కొనే మనోధైర్యం వస్తుందని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులుగా మాసాని సువర్ణ



**పర్వతగిరి/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామానికి చెందిన మాసాని సువర్ణను రెండవసారి మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నియమిస్తూ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ గురువారం నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోసారి అవకాశం కల్పించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకులకు పర్వతగిరి మండల పార్టీ నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, క్రమశిక్షణతో పనిచేస్తానని అన్నారు.

# మండల స్థాయి మూడో తరగతి విద్యార్థులకు ఆటల పోటీలు



**కల్లూరు/మార్చి13(జర్నలిస్ట్ వార్త):** మండల పరిధిలో ప్రభుత్వం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో గురువారం ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగినది. ఈ కార్యక్రమం మొత్తం కూడాను కల్లూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత మాట్లాడుతూ విద్యార్థులకు వ్యాయామ, విద్య, విభాగంపై ప్రతి రోజు శిక్షణ ఇవ్వాళాన్నారు. వేసవి శిక్షణ శిబిరం మే 1 నుండి జూన్ 1 వరకు ఉంటాయని, పిల్లలను ప్రతిరోజు క్రీడా ప్రాంగణమునకు అలవాటు చెయ్యాలన్నారు. స్టేడియం అడ్మినిస్ట్రేటర్ పసుపులేటి వీర రాఘవయ్య సీనియర్ కోచ్ వాలీబాల్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కల్లూరు.ఈ ఆటల పోటీలలో పాల్గొనటానికి 30 మంది బాలికలు 30 మంది బాలురు హోరా హోరీగా తలపడి తమ యొక్క క్రీడా నైపుణ్యాన్ని 80 మీటర్ల పరుగు పందెం నందు, 30 మీటర్ల పరుగు పందెం నందు, బాలురుకు మెడిసిన్ బాల్ 2 కేజీ, బాలికల కు 1 కేజీ నందు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి గెలుపొందారన్నారు.విజేతలు మహిళా విభాగం లో 80 మీటర్ల పరుగు పందెం నందు మొదటి బహుమతి పి. అవంతిక గోల్డ్ మెడల్ ఎం.పీ.పీ. ఎస్, రెండవ బహుమతి జి ఉష్రశ్రీ సిల్వర్ మెడల్ ప్రతిభా స్కూల్ కల్లూరు,మూడవ బహుమతి శ్రీవల్లి ఎంపీ ఎన్ ఎస్ సి. కల్లూరు. బ్రాంజ్ మెడల్ 30 మీటర్ల పరుగు పందెం నందు శ్రీవల్లి ఎన్ ఎస్ పి కల్లూరుకు అందించమన్నారు.గోల్డ్ మెడల్ సిహెచ్ జోష్ణవి, ఎం శ్రీ వర్షిని సిల్వర్ మెడల్ ఈ ముగ్గురు కూడాను ఎన్ ఎస్పి స్కూల్ కల్లూరు విద్యార్థులు.పొంది కొన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్తి సహాయ సహకారాలు అందించినటువంటి రిజల్ట్స్ సీట్లు తయారు చేసినటువంటి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి ,వరక రామారావు, . వెంకటయ్య, గుర్రాల సుదీర్, దంతాల సుధాకర, విజయకుమార్, చక్రవర్తి, నిర్వహణ కార్యదర్శి బోడా భీమా,ఉపాధ్యాయుడు కే రాధాకృష్ణ, తులసి వ్యాయామ దర్శకురాలు, రమేష్, అనిల్,సీనియర్ క్రీడాకారుడు ఖమ్మం పాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

# వితంతు మహిళపై అఘాయిత్యం

## - పాల్పడిన ఓ విలేకరి అరెస్ట్ - రిమాండ్ తరలించిన పోలీసులు




**చెన్నారావుపేట/మార్చి13 (జర్నలిస్ట్ వార్త):** భర్త చనిపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఓ వితంతు మహిళపై ఓ విలేకరి అత్యాచారానికి ఒడిగట్టాడు. ఇంట్లో ఎవరు లేని సమయం చూసి మానవత్వం మరచిపోయి, క్రూరంగా అత్యాచారం చేసిన సంఘటన వెలుగులోకి వచ్చింది. గురువారం ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చెన్నారావుపేట మండలంలోని ఓ గ్రామానికి చెందిన వితంతు మహిళలపై అదే గ్రామానికి చెందిన ప్రధాన దిన పత్రికలో విలేకరిగా పనిచేస్తున్న ఆకుల అశోక్ అనే వ్యక్తి బుధవారం రోజున ఆ మహిళ ఇంట్లో ఎవరు లేని సమయంలో అదునుగా భావించి, మహిళను బలత్కారం చేశాడు. నిస్సహాయ స్థితిలో ఉన్న సదురు మహిళ అవమానం తట్టుకోలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. ఆమెను గమనించిన కుటుంబ సభ్యులు మహిళను అందుబాటులో ఉన్న నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై రాజేష్ రెడ్డి కేసు నమోదు చేసి ప్రాథమిక విచారణ చేపట్టారు. సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆకుల అశోక్ పై అత్యాచారం కేసు నమోదు చేసి, వైద్య పరీక్షలు చేయించి, రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.



# ముందస్తుగా హోలీ వేడుకలు

పర్వతగిరి/మార్చి13(జర్నలిస్ట్ వార్త): పర్వతగిరి మండల పరిషత్ పాఠశాలలో గురువారం ముందస్తుగా హోలీ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు హోళిక దహనం, రంగుల ప్రాధాన్యం గురించి ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ నీరు జ్యోతి, ఉపాధ్యాయులు లలితాదేవి, సుభాషిణి, రామస్వామి, నవీన్ కుమార్, ప్రసాద్, కిషన్ పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన ఏబిసిడి వర్గీకరణ చెయ్యాలి



సత్తుపల్లి/మార్చి13(జర్నలిస్టు వార్త): జనాభా ప్రాతిపదికన ఏబిసిడి వర్గీకరణ చెయ్యాలని మండల ఇంచార్జి గొల్లమండల ముత్తారావు మాదిగ, జిల్లా నాయకులు గోళ్లమూడి శ్రీనివాసరావు లు అన్నారు. గురువారం పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సూచన మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కార్యాలయం ఎదుట ఏబిసిడి వర్గీకరణ కొరకు చేపట్టిన నిరసన దీక్ష ఎమ్మార్పీఎస్ మండల నాయకులకు పూలమాలవేసి మొదలుపెట్టడం జరిగింది.

సత్తుపల్లి ఎంఆర్పిఎస్ నాయకులు సత్తుపల్లి మండల రెవెన్యూ కార్యాలయం ముందు తమ న్యాయమైన డిమాండ్ ఏబిసిడి వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ సామాజిక వర్గం ఉపకులాలకి మూడు మంత్రి పదవులు ఇవ్వాలని అలాగే ఏబిసిడి వర్గీకరణ చేయకుండా గ్రూపు 1 గ్రూప్ 2,ప్రభుత్వ ఉద్యోగాల పరీక్ష ఫలితాలను వెలువడించకూడదని అలాగే భవిష్యత్తులో ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకూడదని జనాభా ప్రాతిపదికన ఏబిసిడి వర్గీకరణ చేసిన తర్వాతే ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ అయిన వెలువరించాలని మాదిగ సామాజిక వర్గం మరియు వారి ఉప కులాలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అమలు చేయాలని, ఇప్పుడు దేశవ్యాప్తంగా బిజెపి పాలిత రాష్ట్రాలైన 20 రాష్ట్రాల్లో ఏబిసిడి వర్గీకరణ చేసి అక్కడ మాదిగ మరియు ఎస్సీ ఉప కులాలు అందరూ కూడా జనాభా ప్రాతిపదికన ప్రతిఫలాలు అందిస్తున్నారు, ఏదైతే సుప్రీంకోర్టు తీర్పించిందో ఆ తీర్పుని ఆధారం చేసుకుని అన్ని బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా వర్గీకరణ అమలు చేయడం జరిగింది అలాగే పక్కనున్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఏబిసిడి వర్గీకరణ చేస్తూ అక్కడ జనాభా ప్రాతిపదికన వాళ్లకు రావలసిన రిజర్వేషన్ను కల్పించటం జరుగుతుంది, మరి మన తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి ఏ విధమైనటువంటి చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆందోళన చేపట్టడం జరిగింది అలాగే మందకృష్ణ మాదిగ సూచన మేరకు సత్తుపల్లి ఎం ఆర్ పి యస్ మండల ఇంచార్జి గొల్లమండల ముత్తారావు మాదిగ, జిల్లా నాయకులు గోళ్లమూడి శ్రీనివాసరావు మాదిగ ,పరిగడుపు లక్ష్మణ్ మాదిగ, మహిళా అధ్యక్షురాలు తగరం మేరీ, వంగూరి సుగుణ, ఇతర నాయకులు ప్రొద్దుటూరి నాగేశ్వరావు మాదిగ కోరారు, ఈ కార్యక్రమానికి సత్తుపల్లి బిజెపి మండల నాయకులు పాలకొల్లు శ్రీనివాస్, బాణోత్ విజయ్, మంద శివ మరియు జిల్లా నాయకులు అందరూ కూడా సంఘీభావం తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఇంకా మేకల రవి,కిన్నెర రాంబాబు,గద్దల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలి

## - మండల స్పెషల్ అధికారి, డిసిఓ నీరజ

**పర్వతగిరి/మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మండల స్పెషల్ అధికారి, డిసిఓ నీరజ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండలంలోని అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లతో తాగునీరు, సాగునీరు, నర్సరీ లపైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీరజ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాల్లో బోర్లు అన్ని రిపేర్లు చేయించి ఉంచాలని కోరారు. అలాగే మిషన్ భగీరథ నీళ్ల సరఫరాలో ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామాల వారీగా తాగునీరు, సాగునీరు సమస్యలను పంచాయతీ కార్యదర్శులను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఏ ఈ, ఇరిగేషన్ ఏ ఈ లను ఆదేశించారు. అలాగే అన్ని గ్రామాల్లోని నర్సరీ లలో జూన్ వరకు మొక్కలు అందుబాటులో ఉండాలని,



ఖాళీ బాగ్స్ ల్లో నారు లేదా విత్తనాలు వేయాలని, అన్ని నర్సరీ లలో మునగ, కరివేపాకు మొక్కలు పెంచాలని ఆదేశించారు. ఎంపీడీఓ మాలోత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో టార్గెట్ ప్రకారం కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు (నీడ, తాగునీరు, మెడికల్ కిట్) ఉండాలని సూచించారు. ఎంపీఓ శ్రీ పాక శ్రీనివాస్ గారు మాట్లాడుతూ వారం రోజుల్లో 100 శాతం టాక్స్ కలెక్షన్ పూర్తి చేయాలని, ఎస్ బీ ఎం పెండింగ్ ఉన్న మరుగుదొడ్లను ఈ నెలాఖరులోగా కట్టించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్లు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుక



**పర్వతగిరి/మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
మండలంలోని బూరుగుమల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు, ఉపాధ్యాయులచే తయారు చేయబడిన బోధన కృత్యముల ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాకా రమేష్ బాబు, పాఠశాల కమిటీ చైర్మన్ గండి భవాని, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములైన వారికి సత్కారం చేశారు. అకడమిక్ అంశాలలో ప్రథమ స్థాయిలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానం చేయబడిన బహుమతులను సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సట్ల కిరణ్ కుమార్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గాయపు లింగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఇలాంటి వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం, విద్యార్థుల ప్రగతిని ప్రదర్శించడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు మంచి సందేశాన్ని ఇచ్చినట్లు అవుతుందని, గ్రామస్తులకు పాఠశాలపై గౌరవం పెరిగేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ ను ఉపాధ్యాయ బృందాన్ని అయన అభినందించారు. ఈ కార్యక్రమం లో హె చ్ ఏం మడత శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు జగదీశ్వరి, సుమన్ కళ్యానీ, మధు సుదన్, చంద్రబాను, రజనీదేవి, రమేష్, దివ్య, రాజు, సంతోష్, ఎమ్మార్సి సిబ్బంది ప్రవీణ్,శిల్ప, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వం దగ్గర డేటా ఉంది..

## ప్రభుత్వం డేటా దాచడం లేదు:మంత్రి పొన్నం

**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
ప్రభుత్వం దగ్గర డేటా ఉంది. ప్రభుత్వ డేటా దాచడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాసన మండలి లో కుల గణన, బిసి రిజర్వేషన్ల పై జరిగిన చర్చలో ఎంఎల్సి తీన్మార్ మల్లన్నకి సమాధానమిచ్చారు. కుల సర్వేపై సభ్యులు సమాచారం ఇచ్చా రని, సర్వేలో పాల్గొన్నారు, ప్రత్యక్ష ఫీల్డ్ విజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్‌గా తీసుకొని ఆ 150 ఇళ్లకు ఒక ఎన్యుమరెటర్ ని 10 మంది ఎన్యుమరెటర్లకు ఒక పరిశిలకుడిని పెట్టీ వికేంద్రీకరణ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రశ్నావళి ఇచ్చి సమాచారాన్ని సేకరిం చామని వెల్లడించారు. స్వచ్ఛందంగా తెలంగాణ సమాజం సమాచారం ఇచిందని పేర్కొన్నారు. బలహీన వర్గాలకు 56 శాతంగా ఈ ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయని వెల్లడించారు. బిసి మేధావులను, ప్రొఫెసర్ పని సంఘాల నాయకులను, మా ఛాంబర్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశా, వారు మూడు అంశాలు కోరారన్నారు. మిస్ అయిన వారు ఉంటే అప్లికేషన్ పెట్టుకోవటానికి అవకాశం ఇవ్వాలని కోరారని వెల్లడించారు.
గత నెల 12 నుండి 28 వ తేది మధ్య ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రజా పాలన కార్యాలయాలలో పోన్ ద్వారా సమాచారం ఇస్తే ఇంటి వద్దకు వచ్చి సమా చారాన్ని సేకరించారని, సమాచారాన్ని సేకరించి 18 వ తారీఖు చట్టం చేస్తున్నామని వెల్లడించారు. చట్టం చేసి కేంద్రం



వద్దకు పోయి స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేస్తున్నామని తెలిపారు. దీనిని అమలు చేసుకునే దిశగా బలహీన వర్గాల బిడ్డగా శాతానికి సంబంధించి ఈ మేజర్ అంశానికి విఘాతం చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని చెప్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో అధికారంలో అన్న పార్టీ కుల గణన చేయడం లేదన్నారు.56 శాతం బిసి జనాభాకి 42 శాతం రిజర్వేషన్ లు చేస్తున్నామని, దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇడబ్ల్యూఎస్ కోసం 10 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేశారు. దానిని రోల్ మోడల్ తీసుకొని ఎందుకు చేయరు అని అడిగడానికి ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. 'సర్వేలో పాల్గొన్నాం. అందరం సమాచారం ఇచ్చాం. ప్రత్యక్షంగా నేను పర్యవేక్షించాను. సమాచారం ఏమైనా పొరపాటు ఉంటే అడగండి. ఆరోపణలు చేస్తే పొరపాటు. 150 ఇళ్లకు ఒక స్టిక్కర్ వేసి ఒక ఎన్యుమారెటర్ ను వేసి సమాచారాన్ని సేకరించాం.
కొంత మిగిలి ఉంటే హైదరాబాద్ , వరంగల్ కార్పొరేషన్ లలో మిగిలి ఉంటాయి. ఈ సమాచారం ద్వారా 42 శాతానికి రాజకీయంగా ,విద్యా , ఉపాధి పరంగా రిజర్వేషన్లకు చట్టబద్ధం చేస్తున్నాం. దీనికి ఎలాంటి ఆటంకం లేకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలి. దీనికి సంబంధించి చట్టం ఎలా చేద్దాం అని సలహా ఇవ్వండి.కేంద్రం దగ్గరకు వెళదాం అడుగుదాం..ఎలా అమలు చెద్దమో కోట్లాడుదాం. లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులను చీఫ్ సెక్రటరీ నుండి గ్రామ స్థాయి వరకు వాడాం. పారదర్శకంగా ఎక్కడ పొరపాటు జరగకుండా రాజకీయ ప్రమేయం లేకుండా స్వచ్ఛంద సమాచారం జరిగింది. 56 శాతం బిసి జనాభా వచ్చింది. కుల గణన తరువాత రిజర్వేషన్లు అమలు కోసమే స్థానిక సంస్థల ఎన్నికలు కూడా వాయిదా వేసుకున్నాం. ఈ అమలు జరగాల్సిందే అని ప్రభుత్వం ముందుకు పోతుంద'ని వెల్లడించారు.

# సిఎం చంద్రబాబుతో నాగం భేటీ

**అమరావతి మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నాగం జనార్దన్‌రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. చాలాకాలం తర్వాత చంద్రబాబును ఏపీ అసెంబ్లీలో గురువారం కలువడంతో నాగంను చంద్రబాబు ఆత్మీయంగా పలకరించారు. నాగం గారు ఎలా ఉన్నారు ? ఆరోగ్యం ఎలా ఉంది? కలిసి చాలారోజులైంది. పిల్లలు ఏం చేస్తున్నారంటూ బాబు ఆరా తీశారు. ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఓబులాపురం మైనింగ్‌కు సంబంధించి ఉమ్మడి ఏపీలో అప్పటి తెలుగుదేశం నేతలపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం హాజరయ్యారు. ఈ క్రమంలోనే నాగం అసెంబ్లీలోని సీఎం చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉమ్మడి రాష్ట్రంలోని కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై బాబు చంద్రబాబు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఇద్దరు నేతలు ఉమ్మడి ఏపీలో చేసిన పోరాటాలపై చర్చించారు. నాగం ÷ర్ బ్రాండ్‌గా ఉండేవారని, పార్టీ ఆదేశిస్తే దూసుకెళ్లేవారని బాబు పేర్కొన్నారు. నాల్గోసారి బాబును సీఎంగా చూడడం సంతోషాన్ని ఇచ్చిందని నాగం పేర్కొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని.. తెలుగు ప్రజలు అన్నిరంగాల్లో విజయం సాధించాలన్నదే తన అభిమతమని నాగం తెలిపారు.



# భారతీయ సంస్కృతిలో హోలీపండగకు ప్రత్యేక స్థానం



**హైదరాబాద్ మార్చి13(జర్నలిస్ట్ వార్త):**
హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోలీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. ప్రధానంగా అన్ని చోట్ల రంగులతో వేడుక చేసుకుంటారు.హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే. హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడబుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

### వేర్వేరు ప్రాంతాల్లో వేర్వేరు ఆచారాలు

హోలీ పండుగ వస్తోందంటే చాలు దేశవ్యాప్తంగా చిన్నా పెద్ద తేడా లేకుండా అందరూ రంగుల్లో



మునిగి తేలుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఉత్సాహంగా ఈ వేడుకను జరుపుకుంటారు. భిన్న మతాలు, ప్రాం తాలు, భాషలు మాట్లాడే వారితో భిన్నత్వం లో ఏకత్వంలా కనిపించేభాగ్యనగరంలో ఈ వేడుకను నూతనోత్సాహంతో జరుపుకోవడం విశేషం.హిందూ పంచాంగం ప్రకారం ప్రతీ ఏడాది పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున హోలీ వస్తుంది. ఈ ఏడాది మార్చి 14న వచ్చింది. అయితే సత్య యుగం నుంచి జరుపుతున్నారు. ఈ సమయంలో కాముని దహనం, డోలికోత్సవం వేడుకలను కూడా జరుపుకొంటారు. ఈ పండుగ చలికాలానికి వీడ్కోలు చెప్పే వసంత రుతువు ప్రారంభాన్ని సూచిస్తుంది.పౌర్ణమి తిథినాడు పశ్చిమ బెంగాల్లో హోలీ రోజు శ్రీకృష్ణుడి విగ్రహాన్ని ఊయలలో ఉంచి డోలికోత్సవం నిర్వహిస్తారు. హిరణ్యకశిపుడు ప్రహ్లాదుడిని ఎలాగైన చంపాలని సోదరి హోలికను పంపుతాడు. ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చొబెట్టుకుని మంటల్లో దూకుతుంది. ఆ సమయంలో ప్రహ్లాదుడు విష్ణు నామ స్మరణలో ఉన్నందున ప్రహ్లాదుడికి ఏమి కాదు, కానీ హోలిక మాత్రం మంటల్లో కాలి బూడిద అవుతుంది. ఇలా చెడు అంతానికి సంకేతంగా కామదహనంగా హోలీ నిర్వహిస్తారు.

### కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు

వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోలీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోలీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోలీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోలీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి. వీటిని ఆచరిస్తూ రంగుల పండగను జరుపుకోవడం వస్తోంది. రంగుల పండుగ హోలీ వచ్చేసింది. గురువారం దేశవ్యాప్తంగా ఈ పండుగను ఘనంగా జరుపుకోనున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ రంగుల్లో మునిగి తేలడానికి సిద్ధమవుతున్నారు. మరోవైపు సహజసిద్ధ రంగులనే వాడాలని జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేపట్టింది. కృత్రిమ రంగులతో ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించింది.

# సప్తగిరి పెళ్లికాని ప్రసాద్..




టాలీవుడ్‌లో కామెడీ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన సినిమాలకు ఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. ఇక అలాంటి జానర్‌లో మంచి కామెడీ టైమింగ్ ఉన్న సప్తగిరి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం పెళ్లికాని ప్రసాద్. ఎప్పుడూ వెండితెరపై నవ్వులు పూయించే అతను, ఈసారి హీరోగా తనదైన స్టైల్‌లో ఫుల్ ఎంటర్టైన్మెంట్ అందించేందుకు సిద్ధమవుతున్నాడు. మార్చి 21న థియేటర్లలో ప్రేక్షకులను అలరించబోతున్న ఈ సినిమాకు అభిలాష్ రెడ్డి గోపిడి దర్శకత్వం వహించారు. ఇక లేటెస్ట్ గా విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది.ట్రైలర్ చూస్తే సినిమా ప్రధానంగా హీరోకు పెళ్లి కావట్లేదు అనే సున్నితమైన అంశాన్ని కామెడీగా చూపించబోతున్నట్లు కనిపిస్తోంది. 36 ఏళ్ల వయసులోనూ పెళ్లి కాకుండా మిగిలిపోయిన ఓ వ్యక్తి జీవితంలో ఎదురయ్యే పరిస్థితులను ఎంటర్టైన్మెంట్ గా రూపొందించారని అనిపిస్తోంది. పెళ్లి ఆలస్యం అవుతున్నప్పుడు కుటుంబ సభ్యులు చెప్పే మాటలు, సమాజం చూపే ప్రెజర్, పెళ్లి విషయంలో వచ్చే ఆశలు, భయాలు అన్నీ ట్రైలర్‌లోనే చూపించారు.ముఖ్యంగా సప్తగిరి నటన ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఉంది. సినిమాలో కామెడీ మాత్రమే కాదు, కొంతవరకు సోషల్ సబ్జెక్ట్‌ను కూడా టచ్ చేశారు. పెళ్లి అనే అంశాన్ని చాలా మందిని ప్రభావితం చేసేలా కథను మలిచిన విధానం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే, వధువు కుటుంబం వారి అంచనాలు, పెళ్లి సంబంధంలో తీసుకునే డిమాండ్లు వంటి అంశాలను చాలా హాస్యంగా ప్రెజెంట్ చేశారు.టెక్నికల్‌గా కూడా సినిమా ఆకట్టుకునేలా ఉంది. సుజాత సిద్ధార్థ్ సినిమాటోగ్రఫీ సినిమా టోన్‌కి బాగా నప్పింది. కామెడీ సినిమాలకు ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ చాలా ముఖ్యం. ఈ విషయాన్ని గమనించి, శేఖర్ చంద్ర అదిరిపోయే సంగీతాన్ని అందించినట్లు ట్రైలర్‌లోనే అనిపిస్తోంది. ఎడిటింగ్ కూడా చాలా క్రిస్ప్‌గా ఉండేలా అనిపిస్తోంది. సినిమాకు సంబంధించిన విజువల్స్, నేపథ్య సంగీతం, డైలాగ్స్ అన్నీ కలిసి హిట్ గ్యారంటీ అనేలా ఉన్నాయి.

# కాలేజ్ రోజుల్లో ఎన్నో లవ్ ప్రపోజల్స్

టాలీవుడ్ హీరో నాగ చైతన్య, హీరోయిన్ శోభితా ధూళిపాళ ఎప్పట్నుంచో ప్రేమలో ఉన్నారని వార్తలొచ్చాయి. కానీ అప్పుడు మాత్రం తమ మధ్య ఎలాంటి బంధం లేదని చెప్తూ తమ ప్రేమను రహస్యంగానే ఉంచారు. మొత్తానికి గతేడాది డిసెంబర్ లో ఈ ప్రేమికులు ఇరు కుటుంబాలను ఒప్పించి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకుని ఒకటైన విషయం తెలిసిందే. నాగ చైతన్య శోభిత కంటే ముందు సినీ తార సమంతను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కానీ వ్యక్తిగత మనస్పర్థల వల్ల పరస్పర అంగీకారంతో చై, సమంతలు విడాకులు తీసుకున్నారు. విడాకులు తీసుకున్న తర్వాత నుంచి చైతన్య, శోభితతో ప్రేమలో ఉన్నాడు. అయితే శోభిత, చైతన్య కంటే ముందు ఓ వ్యక్తిని ప్రేమించిందట. ఈ విషయాన్ని స్వయంగా శోభితానే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. తన స్కూల్ డేస్ లో శోభిత ఓ అబ్బాయిని ఇష్టపడిందట. కానీ ఆ అబ్బాయి మాత్రం అసలు శోభిత వైపే చూసేవాడు కాదట. అతని బిహేవియర్ చూసి తనకు చాలా బాధేసేదని చెప్పిన శోభిత, అతని చూపు తన వైపు తిప్పుకునేందుకు స్కూల్ లో వ్యాస రచన లాంటి పోటీలపై ఫోకస్ చేశానని తెలిపింది. ఆ పోటీల్లో టాపర్ గా నిలిస్తే అయినా ఆ అబ్బాయి తన వైపు చూస్తాడనుకుని ఆశతో శోభిత వాటిపై ఫోకస్ పెట్టిందట. అలా వాటిపై ఫోకస్ చేసే టైమ్ లో అతని గురించి పట్టించుకోవడం పూర్తిగా మానేశానని, క్రమంగా తన మెచ్యూరిటీ లెవెల్స్ పెరిగాయని శోభిత తెలిపింది. కాలేజ్ రోజుల్లో తనకు ఎన్నో లవ్ ప్రపోజల్స్ వచ్చాయని చెప్పిన శోభిత, తాను కూడా కొన్ని లెటర్స్ రాశానని చెప్పింది. అయితే అబ్బాయిల విషయంలో తన అభిరుచి అసలు బావుండేది కాదని చెప్పిన శోభిత మొత్తానికి అక్కినేని రాకుమారుడైన నాగ చైతన్యను పెళ్లాడి తన టేస్ట్ బెస్ట్ అని ప్రూవ్ చేసుకుంది. గతంలో మేజర్, గూఢచారి, కల్కి సినిమాల్లో మెప్పించిన శోభితా బాలీవుడ్ లో పలు సినిమాల్లో నటించింది. ప్రస్తుతం శోభిత గూఢచారి2లో నటిస్తోంది




# రోషన్ 'ఛాంపియన్' గ్లింప్స్..

టాలీవుడ్ యంగ్ హీరో రోషన్ తన మూడో చిత్రంగా 'ఛాంపియన్' అనే ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లో నటిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్ సమర్పణలో వస్తున్న ఈ చిత్రం స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతోంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తుండగా, మిక్కీ జే మేయర్ సంగీతాన్ని అందిస్తున్నాడు. రోషన్ పుట్టినరోజు సందర్భంగా 'ఛాంపియన్' గ్లింప్స్‌ను విడుదల చేయగా, ఇది సినిమాపై అంచనాలను రెట్టింపు చేసింది. గ్లింప్స్‌లో బాల్ తన్నే షాట్‌తోనే కథలోని ప్రధాన విషయాన్ని హింట్ ఇచ్చారు. మట్టిలో తడిసిన రక్తపు కాళ్లతో బాల్‌ను తన్నుతున్న హీరో.. ఆ క్షణంలోనే ఒక విప్లవం మొదలైనట్టు అనిపిస్తోంది. హార్స్ రైడింగ్, అధికారుల బ్యాక్‌డ్రాప్.. ఇది కేవలం ఫుట్‌బాల్ గేమ్ మాత్రమే కాదని, పాత కాలం నాటి ఏదో గొప్ప విషయాన్ని హైలెట్ చేయనున్నట్లు అర్ధమవుతుంది. కొంత మంది గుఱ్ఱస్వారులు ముందుకు దూసుకెళ్తున్న సన్నివేశం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ షాట్ చూస్తుంటే, బ్రిటిష్ కాలం నాటి కథ అనిపిస్తోంది. రోషన్ లుక్ రఫ్ అండ్ టఫ్‌గా ఉండగా, అతని హావభావాలు గట్టిగా పోరాడే ఒక ఫైటర్‌ను గుర్తు చేస్తున్నాయి. టీజర్‌లో మరో హైలైట్ హీరో దూకుడు.. కాలితో తన్నుతూ వెళ్లే స్టంట్ ఒక పవర్‌ఫుల్ సీన్‌లా నిలిచింది. రొషన్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు పూర్తిగా భిన్నంగా ఇందులో కనిపిస్తున్నాడు. అతని హావభావాలు మ్యూజిక్, విజువల్స్‌కి పూర్తిగా సరిపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. మిక్కీ జే మేయర్ సంగీతం ఈ గ్లింప్స్‌లో మరో ప్లస్. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కథనం ఎమోషన్‌ను మలచడానికి బాగా ఉపయోగపడేలా ఉంది. విజువల్స్‌కు తగ్గట్టుగా సౌండ్ డిజైన్, గ్రాండియర్ లుక్ సినిమాకు అదనపు ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఇదే విధంగా ఫుల్ లెంగ్త్ టీజర్ కూడా భారీగా ఉంటుందని ఈ చిన్న వీడియో ద్వారా అర్థమవుతోంది. ఫుట్‌బాల్ మాత్రమే కాదు, ఈ గేమ్ వెనుక ఉన్న కథ, హీరో పాత్ర, దేశభక్తితో కూడిన పోరాటం ఎలా ఉంటుందనేది త్వరలో క్లారిటీ రానుంది. మొత్తానికి 'ఛాంపియన్' గ్లింప్స్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల్లో సరికొత్త ఆసక్తిని కలిగించిందనే చెప్పాలి.




# ఆకలితో రోడ్లపై తిరిగిన రోజులున్నాయ్: దర్శకుడు వంశీ



ఒక 'సితార' .. ఒక 'అన్వేషణ' .. ఒక 'లేడీస్ టైలర్' వంటి సినిమాలను ప్రేక్షకులు ఇప్పటికీ మరిచిపోలేదు. అందుకు కారణం వంశీ దర్శక ప్రతిభ అని చెప్పక తప్పదు. తక్కువ బడ్జెట్ లో నిర్మించిన ఆ సినిమాలు కథాకథనాల పరంగానే కాదు, మ్యూజికల్ హిట్ గా కూడా నిలిచాయి. తన కథలను .. పాటలను గోదావరి తీరంలో పరిగెత్తించిన వంశీని ఆ సినిమాలు ఒక ప్రత్యేకమైన స్థానంలో నిలబెట్టాయి. అలాంటి వంశీ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లను పూర్తి చేసుకున్నారు. తాజాగా ఆయన ఏబీఎన్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తనకి సంబంధించిన అనేక విషయాలను గురించి ప్రస్తావించారు. "నా 50 ఏళ్ల కెరియర్ ను గురించి తలచుకుంటే, ఎలా మొదలైంది .. ఎలాంటి మలుపులు తిరిగింది నా కళ్లముందు కదులుతూ ఉంది. బ్రహ్మచారిగా ఉన్నప్పుడు కోడంబాకం రోడ్లపై ఆకలితో ఎలా తిరిగాననేది నాకు గుర్తుంది" అని అన్నారు. "నేను చేసిన సినిమాలలో 'సితార' నాకు మంచిపేరు తెచ్చిపెట్టింది. అలాంటి ఒక గొప్పకథ దగ్గర ఉంది. గతంలో నాతో హిట్ సినిమాలు చేసిన ఒక నిర్మాతకు ఆ కథను వినిపించాను. వాళ్లకు ఆ కథ చాలా బాగా నచ్చింది. మంచి హ్యూమర్ .. గొప్ప గొప్ప విజువల్స్ .. చక్కని సంగీతానికి అవకాశం ఉన్న కథ అది. ఆ కథను సినిమాగా చేస్తే తప్పకుండా మరో అద్భుతమవుతుందనే నమ్మకం ఉంది" అని అన్నారు. మరి ఆ ప్రాజెక్టు ఎప్పుడు పట్టాలెక్కుతుందనేది చూడాలి.

# శ్రియా వయసు తగ్గుతుందా ఏంటి?



2001లో 'ఇష్టం' సినిమాతో టాలీవుడ్‌లో శ్రియా సరన్ అడుగు పెట్టింది. మొదటి సినిమానే భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. అంతే కాకుండా నటనకు ఆస్కారం ఉన్న పాత్ర చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇష్టం సినిమాతో టాలీవుడ్‌లో జెండా పాతిన శ్రియా వెనక్కి తిరిగి చూసుకునే అవకాశం రాలేదు. ఇష్టం సినిమా సూపర్ హిట్ కావడంతో వెంటనే స్టార్ హీరో నాగార్జున సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. అప్పట్లో నాగార్జున సినిమాలో నటించే అవకాశం రావడం అనేది స్టార్ హీరోయిన్ కావడానికి దారి వంటిది అంటారు. అలా నాగార్జున నటించిన సంతోషం సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించినప్పటికీ ఎక్కువ గుర్తింపు ఈమెకే లభించింది. నాగార్జునతో సినిమా తర్వాత మరోసారి బాలకృష్ణతో సినిమాలో నటించింది. బాలకృష్ణ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ చెన్నకేశవ రెడ్డి సినిమాలో శ్రియా నటించింది. ఆ తర్వాత తరుణ్‌తో నువ్వే నువ్వే, ఉదయ్ కిరణ్ తో నీకు నేను నాకు నువ్వు, మెగాస్టార్ చిరంజీవితో ఠాగూర్ సినిమాలు చేసింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి వరుసగా మూడు సంవత్సరాలు వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా అర డజను సినిమాలు వరుసగా ఈమెకు సక్సెస్‌ను తెచ్చి పెట్టడంతో దాదాపు రెండు దశాబ్దాల పాటు సినిమా ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తెలుగులోనే కాకుండా హిందీ, తమిళ్, ఇంగ్లీష్ సినిమాలోనూ శ్రియా నటించిన విషయం తెల్సిందే.



# రాజా సాబ్ ఆడియన్స్ కు రేర్ ఎక్స్ పీరియన్స్..

రెబల్ స్టార్ ప్రభాస్ మారుతి కాంబినేషన్ లో వస్తున్న సినిమా రాజా సాబ్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు థమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. థ్రిల్లర్ జోనర్ లో వస్తున్న ఈ సినిమా విషయంలో మేకర్స్ ప్లానింగ్ అంతా ఒక రేంజ్ లో ఉంది. ఐతే స్టార్ సినిమాల్లో థ్రిల్లర్ జోనర్ సినిమాలు చాలా అరుదు. అందులోనూ ప్రభాస్ లాంటి స్టార్ తో ఇలాంటి అటెంప్ట్ నెవర్ బిఫోర్ అని చెప్పొచ్చు. ఇప్పటివరకు రాజా సాబ్ సినిమా నుంచి కేవలం ప్రభాస్ ఎంట్రీ తో పాటు మోషన్ పోస్టర్ మాత్రమే వచ్చాయి. సినిమా నుంచి టీజర్ కోసం ఫ్యాన్స్ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఐతే రాజా సాబ్ సినిమా నుంచి లేటెస్ట్ గా వస్తున్న టాక్ ఏంటంటే ఇది ఆడియన్స్ కు ఒక రేర్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని అంటున్నారు. రెగ్యులర్ థ్రిల్లర్ కథలు, సినిమాలకు భిన్నంగా ఈ సినిమా నెక్స్ట్ లెవెల్ లో ఉండబోతుందని తెలుస్తుంది. థ్రిల్లర్ సినిమా అనగానే భయ పెట్టడం నవ్వించడం ఉంటాయి ఐతే ఈ సినిమాలో ఆ రెండిటితో పాటు ఆడియన్స్ కు ఒక కొత్త ఎక్స్ పీరియన్స్ కూడా ఫీల్ అయ్యే ఛాన్స్ ఉంటుందట. పాన్ ఇండియాలో భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్ ఇలాంటి కథను ఎంపిక చేసుకోవడమే పెద్ద సాహసం అనిపించేలా ఈ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సినిమాను అసలైతే ఈ సమ్మర్ కి తీసుకు రావాలని అనుకున్నారు కానీ కుదరలేదు.